

కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను అరెస్టు చేస్తున్న పోలీసులు

## చలో సచివాలయంకు వచ్చిన ఎఎన్ఎంలు అరెస్టు

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో సచివాలయం ప్రదర్శన'కు సోమవారం వచ్చిన ఆనేక మందిని పోలీసులు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహాం ఎదుట పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తెలంగాణ యునైటేడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన పిలుపుమేరకు వివిధ జిల్లాల నుంచి ప్రదర్శనకు వచ్చిన ఎఎన్ఎంలను పోలీసులు ఎక్కడిక్కడిక్కడ అరెస్టు చేయగా, అంబేద్కర్ విగ్రహాం వద్దకు వచ్చిన ఎఎన్ఎంలు సచివాలయం వైపు వెళ్ళడానికి ప్రయత్నించారు. దీంతో వారు రోడ్డుపైన బెఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి, తీవ్ర ఉద్రిక్తత నెలకోంది. దీంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పోలీసుల జులం నశించాలని నినదించారు.

## అన్నిరంగాలు కలిస్తేనే పరిపూర్ణ సమాజం

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



కార్యక్రమంలో మాట్లాడుతున్న గవర్నర్ దత్తాత్రేయ, శివాజీ రాజా

హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త: రాజకీయం అంటే కేవలం పరిపాలన మాత్రమే కాదని.. మిగతా అన్నిరంగాలు కలిస్తేనే పరిపూర్ణ సమాజంగా పరిగణించబడుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాడైరీ వార్షికోత్సవ కార్యక్రమానిని ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలురంగాల్లో ప్రముఖ పాత్ర పోషించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుతోనే పరిపాలన సాదిస్తున్నామని పాలకులు తెలుసుకోవలన్నారు. ప్రధాని తెచ్చిన నూతన విద్యావిధానం వల్ల మాతృభాష ప్రాముఖ్యత పెరిగిందని, తాను ఒకసారి అంతర్జాతీయ వేదికపై ప్రసంగించాల్సి వచ్చినప్పుడు హిందీలోనే మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజాహితం కోరే వారిని సన్మానించడం సంతోషరమన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహాకులు సురేష్, రాజు, డేవిడ్ రాజు, సినీనటుడు శివాజీ రాజా, చంద్రకాంత్, ఉప్పల శ్రీనివాస్ గుప్త ,సోలార్ సైంటిస్ట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య

బ్రిటీష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్



ఒప్పందం చేసుకుంటున్న భారత్ -యుకె ప్రతినిధులు

హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త: నగర విద్యార్థులకోసం ప్రపంచ స్థాయి వేదికను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైనట్లు బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యుకెలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన విట్‌గిఫ్ట్ స్కూల్‌నగరానికి చెందిన సిబిక్వెప్ట్ ఎడ్యూకేషన్ మధ్య విద్యాభాగస్వామ్య ఒప్పందం జరిగింది. దీనికి ఓవెన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యుకె-ఇండియాల మధ్య విద్యా భాగస్వామ్యం సంతోషకరమన్నారు. ఈవిశేషమైన ప్రయత్నం వెనుక ఉన్న బృందాలను ఆయన ప్రశంసించారు. సేజ్‌బ్రూక్ అకాడమీ వ్యవస్థాపకులు ప్రవీణ్‌రాజు మాట్లాడుతూ తమ అకాడమీ కేవలం విద్యకంటే నైపుణ్యానికి ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఇది సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. నగర శివారులోని కొల్లూరులో ఏర్పాటు చేసే పాఠశాల 2025 ఆగస్టులో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో క్రిస్‌రామ్‌సే, అసిఫ్ పటేల్, డేవిడ్ బేట్స్, విపుల్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి మెహరిన్

## నిజాం కళాశాలలో చేగువేరా వర్ధంతి

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:ప్రపంచ యూత్ ఐకాన్ చేగువేరా వర్ధంతి సోమవారం నిజాం కళాశాల ప్రాంగణంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు నాగరాజు, భీమేన్స్, రాకేష్ తదితరులు మాట్లాడుతూ ఉద్యమాలు, త్యాగం, విప్లవం గురించి వివరించడం జరి గింది. చేగువేరా సామ్రాజ్య వ్యతిరకతే నిజమైన జాతీయుత అన్న స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని, ఎల్లప్పుడు మన హక్కుల కోసం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలని కోరారు.

## ముషీరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ శంఖుస్థాపనలు నిర్వహించారు. భోలక్‌పూర్ డివిజన్‌లోని కృష్ణనగర్‌లో డ్రైనేజి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పోరేటర్ గౌసుద్దీన్‌తో కలసి ప్రారంభించిన ఆయన ముషీరాబాద్ డివిజన్‌లో కార్పోరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్‌తో కలసి పలుచోట్ల పైప్‌లైన్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్ డివిజన్‌లోని చిక్కడపల్లి, గాంధీనగర్‌లలో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో దాదాపు కోటీ యాభైలక్షల బడ్జెట్‌తో అభివృద్ధి పనులకు ఈరోజు శ్రీకారం చుట్టటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, బీజేపీ నగర నాయకుల ఏ.వినయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్, శివముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, గోవింద్, ప్రశాంత్, ముషీరాబాద్ బీజేపీ నాయకులు నవీన్‌గౌడ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# మొదలైన ఎన్నికల సంరంభం

## షెడ్యూల్ విడుదల ● ఎవరి వ్యూహాల్లో వారు బిజీ





| | |
|---|---|
| నోటిఫికేషన్ తేది | 03.11.2023, |
| పోలింగ్ | 30.11.2023 |
| కౌంటింగ్ | 03.12.2023 |
| నామినేషన్లు | 10.11.2023 |
| నియోజకవర్గాల సంఖ్య | 15 |
| రిజర్వుడు స్థానాలు | కంటోన్మెంట్ (ఎస్సీ) |
| ఓటర్లు | |
| పురుష ఓటర్లు | 22,79,617 |
| మహిళా ఓటర్లు | 21,62,541 |
| ఇతరులు | 300 |
| మొత్తం | 44,42,458 |
| సర్వీసు ఓటర్లు | 404 |
| ఎన్ఆర్ఐ ఓటర్లు | 847 |
| పిడబ్ల్యుడి ఓటర్లు | 24,163 |
| 80+ ఓటర్లు | 83,588 |
| ఈపి రేషియో | 744 |
| జెండర్ రేషియో | 949 |
| 18-19 యువ ఓటర్లు | 59,082 |

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల తేదీలను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని స్థానాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.నవంబరు 3న ఎన్నికల నోటిఫికేషన్, 10న నామినేషన్ల సమర్పణ, 13న నామినేషన్ల పరిశీలన, 15వరకు నామినేషన్ల ఉపసంహారణ,నవంబరు 30వ తేదీన పోలింగ్, డిసెంబరు 3న ఎన్నికల ఫలితాలు విడుదల అవుతాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో నగరంలో ఎన్నికల వ్యూహాల్లో ఎవరికి వారు బిజీఅయ్యారు. ఎన్నికలకు అధికార బిఆర్ఎస్ ముందే సిద్ధమైంది. ఆపార్టీ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించింది. అయితే గ్రేటర్ పరిధిలోని మరో మూడు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. మల్కాజ్‌గిరి, నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాల్లో పోటీలో ఉండే నేతలను బిఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించనుంది. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి టిక్కెట్ నిరాకరించి ఆ స్థానంలో బండారి లక్ష్మారెడ్డిని ఎంపిక చేశారు. ఇక మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోవడంతో ఆస్థానం నుంచి మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఎంపిక చేయాలని అనుకుంటున్నారు. అనధికారిక సమాచారంతో రాజశేకర్‌రెడ్డి నియోజకవర్గాల్లో రాజకీయ కార్యకలాపాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం అసంతృప్తి, అసమ్మతి నేతలను బుజ్జగించే పనిలో బిఆర్ఎస్ ఉంది. కాగా నియోజకవర్గాల్లో కొద్ది రోజులుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను హడావిడిగా చేసింది. ఆపార్టీ ఎమ్మెల్యేలు, ఆపార్టీ నేతలు పెద్దఎత్తున నియోజకవర్గాల్లో పర్యటించారు. పథకాల పేరుతో ఇప్పటికే ఓటర్లను కలిశారు.డబుల్ బెడ్‌రూమ్‌లు, బిసి బంధు, దళిత బంధు, గృహాలక్ష్మీ,సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదా రులకు ఆర్థిక తోడ్పాటు అందించే విషయంలో ఎమ్మె ల్యేలు, ఇతర పార్టీ నేతలు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.

ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో నియోజకవర్గాల్లో ఆ పార్టీ నేతల్లో అయోమయం నెలకొంది. గతంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు సైతం ఇప్పుడు టిక్కెట్లు ప్రకటించిన తర్వాతే రంగంలోకి దిగుదామనే ఉద్దేశంతో ఉండిపోతున్నారు. క్యాడర్‌లోనూ స్తబ్ధత నెలకొంది. కాంగ్రెస్ పరంగా చూస్తే ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గరు నేతలు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. మల్కాజ్‌గిరి నుంచి మైనంపల్లి హనుమంతరావు, ముషీరాబాద్ నుంచి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ఎల్బీనగర్ నుంచి మధుయాస్కీగౌడ్, నాంపల్లి నుంచి ఫిరోజ్‌ఖాన్‌లు తప్ప మిగిలిన నాయకులకు ఎవరికి ఎటువంటి సంకేతాలు అందలేదు. అంబర్‌పేట నుంచి నూతి శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, ఖైరతాబాద్ నుంచి రోహిణ్‌రెడ్డి, విజయారెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి అజారుద్దీన్, విష్ణువర్ధన్‌రెడ్డిల మధ్య పోటీ ఉంది. నగర పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

బిజెపి పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ఎవరికి టిక్కెట్ దక్కుతుందన్న దానిపై స్పష్టమైన సంకేతాలు లేవు. నగరంలో సుమారు 200 మంది నాయకులు టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అంబర్‌పేట నుంచి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ముషీరాబాద్ నుంచి బండారు దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మీ, ఖైరతాబాద్ నుంచి చింతల రామచంద్రారెడ్డిలు పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.గోషామహల్ నుంచి బిజెపి నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కొద్ది నెలల కిందట పార్టీ నుంచి బహిష్కరించారు. దీన్ని ఎత్తివేసి తిరిగి అతనికే టిక్కెట్ ఇస్తారో ఇవ్వరో తేల్చలేని పరిస్థితి నెలకొనడం గమనార్హం. ఎంఐఎం పార్టీ కూడా ఇంత వరకు అధికారికంగా అభ్యర్థులను ప్రకటించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కొందరికి స్థానచలనం, వారసుల అరంగేట్రం వంటి పరిణామాలు కనిపిస్తున్నాయి.

### 15 నియోజకవర్గాల పరిధిలో షెడ్యూల్ విడుదల

**షెడ్యూల్ విడుదల చేసి జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**1688 లోకేషన్‌లలో 3986 పోలింగ్ స్టేషన్‌లు**

**34,452 పోలింగ్ సిబ్బంది**

**8 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు 90 ఫ్లైయింగ్ స్క్వాడ్**

**15 వీడియో సర్వెలెన్స్**

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ షెడ్యూల్ విడుదల చేశారు. జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గ పరిధిలో ఒక నియోజకవర్గం సికింద్రాబాద్ కంట్రోన్మెంట్(ఎస్‌సి) రిజర్వుగా ఉంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిన అనంతరం సోమవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## హామీలన్నీ నెరవేర్చాను.. మరోమారు ఆశీర్వదించండి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



గండిపేట మండలంలో వాటర్ వాటర్ రిజర్వాయర్లను ప్రారంభించిన ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలన్నింటిని నెరవేర్చానని, మరోమారు నన్ను ఆశీర్వదించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రజలను కోరారు. గండిపేట మండలంలోని బండ్లగూడ, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధుల్లో పలు వాటర్ రిజర్వాయర్లను ఎంపి రంజిత్‌రెడ్డి, మేయర్ మహేందర్‌గౌడ్, చైర్ పర్సన్ రేఖ యాదగిరిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో సంక్రాంతి నుంచే మహిళలు మంచి నీటి కోసం బిందెలు పట్టుకొని వాటర్ ట్యాంకర్ల వద్ద యుద్ధాలు చేసే వారని తెలిపారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీరిచ్చి, అలాంటి ఇబ్బందుల నుంచి మహిళలకు శాశ్వత విముక్తిని కల్పించారని తెలిపారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వితంతువులకు ఆసరా పించన్లు, రైతులకు రైతు భీమా, రైతు బంధు, ధాన్యానికి గిట్టుబాటు ధరలు, యువతులకు కళ్యాణలక్ష్మీ కింద రూ.లక్షా 116, అప్పుడే పుట్టిన బిడ్డలకు కేసీఆర్ కిట్లు, దళితబంధు వంటి సంక్షేమ పతకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. సమైక్య పాలనలో ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియక అన్నదాతలు పొలాల వద్దనే నిద్ర పోయే వారని, ఇప్పుడు 24.గంటలు నాణ్యమైన కరెంటును అందించి వారి కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా మార్చిన సీఎం కేసీఆర్ దార్శనిక, పారదర్శక పాలనకు మరో మారు పట్టం కట్టాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని, ఇన్నాళ్లు ఇళ్లకే పరిమితమైన ప్రతిపక్ష నేతలు మీముందుకు వచ్చి మాయ మాటలు చెబుతారని, వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్లు శరత్‌చంద్ర, సురేందర్‌రెడ్డిలు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమైనా అది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : అభివృద్ధి పనులు జరిగినా, ప్రజా సమస్యలు పరిష్కారమైనా అది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్‌లలో 96లక్షల రూపాయల విలువైన 7 అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ముందుగా సనత్‌నగర్ ఇండస్ట్రీయల్ ఏరియాలో 18లక్షల వ్యయంతో, ఎస్ఆర్‌టి కానలీలోని కోవెల్స్ హైస్కూల్ వద్ద 18.50లక్షల వ్యయంతో, అమీర్‌పేట డివిజన్‌లోని రేణుకనగర్‌లో 11.50లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా రాంరెడ్డి హాస్పిటల్ వద్ద 8.50లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజి పనులు, ఎస్ఆర్‌టి కాలనీలో 16లక్షల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ లైన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సమీపంలో 16.50లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్, సీవరేజ్‌లైన్ పనులు, సత్యం థియేటర్ వద్ద 7లక్షల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీ, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డిసి జగన్, ఈఈ ఇందిర, వాటర్‌వర్క్స్ సిజిఎం ప్రభు, ఎలక్ట్రికల్ డివి అమర్‌నాథ్, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.







ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సోమవారం జరిగిన న్యూజిలాండ్ - నెదర్లాండ్ మ్యాచ్‌లో ప్రేక్షకుల సందడి. ఈమ్యాచ్‌లో నెదర్లాండ్‌పై న్యూజిలాండ్ విజయం సాధించింది.

## గ్రంథాలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన



గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మాల్లారెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: బోయిన్‌పల్లిలో లైబ్రరి నిర్మాణ పనులకు మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శంఖుస్థాపన చేశారు. రూ. 1కోటి 50లక్షలతో గంధాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ దయాకర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజి ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, నేతలు ముప్పిడి మధుకర్, ప్రభుగుప్త, అరుణ్ యాదవ్, ప్రవీన్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## రైలు సర్వీసులను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



జెండా ఊపి రైలు సర్వీసులను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంతంలో నాలుగు రైలు సర్వీసుల పొడిగింపును జెండాఊపి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరత్‌తేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీలు చేస్తున్న అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహ్మారాజు

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నగరంలో అన్ని ప్రాంతాలల్లో పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఈమేరకు సోమవారం రాత్రి7గంటల సమయంలో అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మారాజు ఆద్వర్యంలో పోలీసులు బృందం వాహనాలను తనిఖీలు చేశారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్లులు,ఆటోరిక్షాలు,ద్విచక్రవాహనాలను ఉదయం, సాయంత్రం వేళ్లలో ఎన్నికలు పూర్తై అయ్యే వరకు వాహనాలను తనీఖీలను చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ వాహనాలలో డబ్బులు దొరికితే వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని,రశీదు ఉండాలని ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మారాజు తెలిపారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : షేక్‌పేట డివిజన్‌లోని గ్రౌండ్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలను అంగరంగా వైభవంగా ప్రారంభించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో 2500మంది మహిళలకు బతుకమ్మ కానుకలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి ఆడపడుచులతో బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని పండగలను ఘనంగా నిర్వహించుకుంటూ బహుమతులను అందజేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట రుణమాఫీ చేయాలి

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: రైతులకు పంట రుణమాఫికి ఏలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సోమవారం బషీర్‌బాగ్‌లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ మాట్లాడుతూ 2018లో బ్యాంకుల్లో పంట రుణాలను తీసుకున్న రైతులకు రుణాలు మాఫీ చేస్తామని ఉత్తర్వులు జారీచేసి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని ఆరోపించారు. రుణాల మాఫీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని అనేక ఆందోళనలు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. తక్షణమే రుణమాఫీని అమలు చేయలని ఆమె డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సంఘం ప్రతినిధి బృందం కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించేందుకు లోపలికి వెళ్ళడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. దీంతో రైతులకు పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించి వస్తామని సంఘం నాయకులు చెప్పడంతో పోలీసులు శాంతించారు. అనంతరం సంఘం ప్రతినిధి బృందం ఉప కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించింది.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అక్రోశం తగదు

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10 శాతం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్‌లపై కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అక్రోశం వెళ్ళబుచ్చడం తగదని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ నియామకాలలో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు తక్కువ మార్కులకు ఎంపిక అయ్యారని ఆరోపిస్తూ కొంత మంది విమర్శించడం సమంజసం కాదన్నారు. గత 70 ఎళ్ళ నుంచి 90 శాతం మార్కులు సాధించినా విద్యా, ఉద్యోగ అవకాశాలు రానినేపధ్యంలో ఏనాడు ఇతర వర్గాలను ఓసిలు నిందించలేదని, ఇతర వర్గాల రిజర్వేషన్‌లను నష్టం కలగకుండా కేవలం అగ్రవర్ణాలలోని పేదలకు ఉద్యోగ అవకాశాలు వస్తే ఇతర వర్గాలకు నష్టం ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం కేటాయించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను వ్యతిరేకించరాదని ఆయన కోరారు.

## 140 మంది లబ్ధిదారులకు పత్రాలు పంపిణి



లబ్ధిదారులకు పత్రాలను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకానికి సంబంధించి అంబర్‌పేట డివిజన్‌లో అర్హులైన 140 మంది లబ్ధిదారులకు పటేల్‌నగర్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ విజయ్‌కుమా2ర్‌గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్రాలను అందుకున్న లబ్ధిదారలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కెసిఆర్, కాలేరుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సాలూరి సంగీత పురస్కారాలు ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: రసమయి సంస్థ ఆధ్వర్యంలో రఘుపతి వెంకయ్య అవార్డుగ్రహీత డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు 101 జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని సాలూరి సంగీత పురస్కారాలను 10న ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహకసంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాము వివరించారు. గత నాలుగు దశాబ్దాలకుపైగా సంగీత రంగంలో విశేషమైన కృషి చేస్తున్న స్వకర్తలకు, గాయనీ గాయకులకు ఈ పురస్కారాలను ముఖ్యఅతిథిగా హారవుతున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి చేతులమీదుగా అందించడం జరుగుతుందన్నారు. దూరదర్శన్ పూర్వ సంచాలకులు డాక్టర్ పి.మధుసూదన్‌రావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ నీటిపారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, సుప్రసిద్ధ సంగీత దర్శకులు సాలూరివాసురావు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ పురస్కారాలను శారద ఆకునూరి, వి.ఎ.లక్ష్మి, ఎం.అమృతవల్లి, పద్మశ్రీ, వికె.దుర్గ, చింతలపాటి సురేశ్, విజయ మండపాక, పవన్‌చరణ్‌లకు అందిస్తున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాలూరి వాసురావు స్వరపరచిన 'ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల గానం ఉంటుందని వివరించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె వాయిదా

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపధ్యంలో గత నెల 20వ తేదీ నుంచి నిరవధికంగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ పావని, జంపాల రవీందర్ తెలిపారు. 10వ తేదీ నుంచి కార్మికులు విధుల్లోకి వెళ్ళాలని వారు సూచించారు. సిఎం కెసిఆర్ వంట కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం తక్షణమే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.

## కస్తూరిబా మహిళా సంఘం సభ్యులకు సత్కారం

నేరేడ్‌మెట్ అక్టోబర్ 9 ప్రభాతవార్త: శ్రీ సాయినగర్ కస్తూరిబా మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల వెంకన్నగౌడ్, బుగ్గ ఉపేందర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు కాలనీ సలహాదారుడు రంపె చంద్రమౌళి ఏక గ్రీవంగా ఎన్నుకోబడిన సింగం కళమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హేమలత, పద్మ, సహాయ కార్యదర్శి విజయశ్రీ, వరమ్మ, టి. సత్తమ్మ, డి. మంజుల, జ్యోతి, రాపోలు కవిత, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, రొయ్యల క్రిష్ణ, ఆకుల ప్రభాకర్, కోశాధికారి సుభాష్ గుప్తా, సహాయ కార్యదర్శి వెంకటేష్ శ్యామల, మెతుకు ధన్‌రాజ్, ప్రచార కార్యదర్శులు రొయ్యల మహేష్, సోమేష్, వంగరి శ్రీను, వెంకటేష్ గౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్, బిజెపి నేతలు శ్రీకాంత్, నర్సింగరావు, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, ప్రశాంత్, తేజ, యుసీడీ అధికారులు మధు, అంగన్వాడీ టీచర్‌లు నర్సమ్మ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిచేలా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని అన్నారు. ఇందులో భాగంగానే బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## పేద ప్రజలకు అండగా గ్యారంటీలు: పి విజయారెడ్డి

ఖైరతాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ గ్యారంటీలను రాబోయే కాలంలో ఇవ్వనుందని కార్పొరేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి పేర్కొన్నారు. 'హాత్ సెమాత్ జోడో' యాత్రలో భాగంగా తమ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల నేతృత్వంలో సుడిగాలి పాదయాత్రను ఖైరతాబాద్ నియోజక వర్గం పరిధి డివిజన్‌లలోని బస్తీల, కాలనీలలో విజయారెడ్డి ఇంటింటికి తిరిగి గ్యారంటీలతో కలిగి ఉన్న కరపత్రాన్ని పంపిణి చేస్తూ అన్ని వర్గాలలో పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుందన్నారు. ఎన్ని రాజకీయ శక్తులు, పార్టీలు విమర్శలు గుప్పించినా గతంలో ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీలను నేడు సోనియమ్మను ప్రజలంతా గుర్తు చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. సుస్థిరపాలన అందించేది కాంగ్రెస్ మాత్రమేనని విజయారెడ్డి తెలిపారు. పలు కార్యక్రమంలో ముఖ్యం 'హాత్ సే హాత్ జోడో' యాత్రలో నాయకులు, అభిమాన కార్యకర్తలు, బస్తీల, కాలనీల పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: వికలాంగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి వీడాలని వికలాంగుల సంక్షేమ సంస్థ మాజీ ఛైర్మన్, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో వికలాంగుల కొరకు కేటాయించబడ్డ బ్యాక్‌లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, వికలాంగుల జీవితాలకు భరోసా కల్పించేలా ప్రభుత్వ ఉద్యోగం కానీ ఉపాధి కానీ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పట్ల సానుభూతి కాకుండా చేయూతనందించి, సమాజంలో మనుషులుగా నిలబెట్టాలని కోరారు. కే.వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డీ జాతీయ నాయకులు నంభురాజన్, టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, నాగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

అల్వాల్, అక్టోబరు 9 ప్రభాతవార్త: పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. కాంగ్రెస్ నేతలను కేసులు పేరుతో భయానికి గురి చేస్తున్నారనే కారణంతో ఆయన సోమవారం అల్వాల్ పోలీసు స్టేషన్‌కు రావడం జరిగింది. సిఐ అందుబాటులో లేని నేపధ్యంలో ఉన్న సిబ్బందితో సమావేశం అయ్యారు. ర్యాంక్ ల్యాండ్ ఎవెన్యూ విషయమై సంఘటనలో లేని వారిని కేసులు నమోదు అయ్యాయయని పోలీసు స్టేషన్‌కు రావాలని బెదిరించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మహిళా కార్యకర్తలకు రాత్రి 10.30గంటలు సమయంలో పోలీసు స్టేషన్ నుంచి ఫోన్‌లు వస్తున్నాయని తెలిపారు. ఒంటిపై కిరోసిన్ పోలీసుకుని ఆత్మహత్య చేసుకుంటానని మహిళ కార్యకర్త ఆవేదనతో తనతో చెప్పిందన్నారు. పోలీసులు దౌర్జన్యం ఎలా ఉందనే దానికి ఇది ఒక ఉదాహరణ అని మైనంపల్లి తెలిపారు. నగరంలో ఉన్న అధికార ఎమ్మెల్యేలు అందరి గన్‌మెన్‌లు అలాగే ఉండగా తన గన్‌మెన్‌లను మార్చడం ద్వారా ప్రభుత్వ విధానం అర్థం అవుతోందన్నారు. దాడులు చేసిన వారిని వదిలి తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై కేసులు అంటూ బెదిరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాక్ ల్యాండ్ ఎవెన్యూ సంఘటనలో ఉన్న వైరి పక్షాన్ని పిలిచిన నాడు తాము కూడా వస్తామని అంతే కాని ఒంటెత్తు పోకడలకు పోవద్దని ఆయన పోలీసులను కోరారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి : డీఈ శివశంకర్



నూతన లైన్‌మెన్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇబ్రహీంభాగ్ విద్యుత్ డివిజన్ డిఇ శివశంకర్

నార్సింగి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : విద్యుత్ శాఖలో నూతనంగా విధుల్లోకి వచ్చిన లైన్‌మెన్లందరూ అంకిత భావంతో పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని ఇబ్రహీంభాగ్ విద్యుత్ డివిజన్ డిఇ శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం ఈ డివిజన్‌లో 17.మంది నూతన లైన్‌మెన్లు విధుల్లోకి చేరి, మర్యాదపూర్వకంగా డీఈని కలిశారు. కొత్తగా విధుల్లోకి చేరిన లైన్‌మెన్లందరికి డిఇ శివశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పని చేయడం కత్తిమీద సాములాంటిదని, ఇటు విద్యుత్ సంస్థ అధికారుల ఆదేశాలను పాటిస్తూనే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కరెంటు సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఇష్టపడి ఎంచుకున్న ఈ ఉద్యోగంలో కష్టపడితే మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. అలాగే లైన్‌మెన్లకు 1104.యూనియన్ అదనపు కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇబ్రహీంబాబు, విజయ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అత్తాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, పార్టీల నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 9 ప్రభాత వార్త : అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధి లోని పలు బస్తీలలో రెండు కోట్ల ఏడు లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లుతో పాటు పలు అభివృద్ధి పనులకు ఆమె సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించటానికి అన్ని విధాల పాటు పడుతున్నానని తెలిపారు. జిహెచ్ఎంసి డిఇ శంకర్ నాయక్, ఏఈ నరసింహమూర్తి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి ఎం.కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీరాంరెడ్డి, పార్టీల నాయకులు చెరుకు అమరేందర్, కొలను సుభాష్ రెడ్డి, మిద్దెల సురేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కాడెం సుధాకర్, బీటుకూరి సిద్దేశ్వర్, బంగి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పాలికా బజార్ ప్రక్కన రోడ్డుపై ఇష్టానుసారంగా పుట్‌పాత్‌పై వెలిసిన వ్యాపారులతో పాదాచారులకు ఇబ్బంది పడుతున్నా.. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, SLP జోన్, GHMC
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం. 39/EE/CIR-20/SLPZ/GHMC/1-2/2023-24, తేది: 07.10.2023
నిట్ నెం. పైన పేర్కొన్నది. పని కేటగిరీ: బతుకమ్మ వేదిక మరియు CC రోడ్. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 42.50. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 09.10.2023 మ.1.30 గం. 12.10.2023 మ.1.30 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, CIR-20, SLPZ, GHMC 9849906745.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.No.22-09-PP/CL/Advt/1/2023-24, తేది: 09.10.2023


## బూత్‌స్థాయి కమిటి సన్నాహక సమావేశం

నిజాంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త: బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్‌స్థాయి కమిటి సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. టిపిసిసి ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో పార్టీ అనుసరించిన వ్యూహాలు, అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంపై ప్రధానంగా చర్చించారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు క్షేత్రస్థాయిలో సిద్దం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలు, ప్రచార సమావేశాలు సోషల్ మీడియాలో వెంటనే అప్లోడ్ చేసేలా ప్రతి ఒక్కరు అలెర్ట్‌గా ఉండాలన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బ్యాడ్మింటర్ కోర్టును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: జీడిమెట్ల డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తొన్నట్లు కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని జైరాంనగర్‌లో రూ,80లక్షలతో డ్రైనేజీ, రూ,16లక్షలతో సిసిరోడ్డు, వినాయకనగర్‌లో రూ,35లక్షలతో డ్రైనేజీ, మీనాక్షి ఎస్టేట్స్‌లో రూ,70లక్షలతో నిర్మించిన బ్యాడ్మింటన్ కోర్టు, రుక్మిణి ఎస్టేట్స్‌లో రూ,9లక్షలతో అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్కును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆయా కాలనీలో ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, జ్ఞానేశ్వర్, ఝూన్సీ, నరసింహా, శంకర్, లక్ష్మణ్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్‌సేనా జాయింట్ సెక్రెటరీగా సునీల్ అగర్వాల్



సునీల్ అగర్వాల్‌కు భజరంగ్‌సేనా జాయింట్ సెక్రటరీగా నియామక పత్రాన్ని అందచేస్తున్న సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్, అక్టోబర్9 ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్‌సేనా జాయింట్ సెక్రటరీగా సునీల్ అగర్వాల్‌ను నియమించారు. ఈమేరకు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్ లక్ష్మన్‌రావుగుప్త సునీల్ అగర్వాల్‌కు నియమాక పత్రాన్ని అందచేశారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షులు రంజనీ శ్రీరామోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బీటీ రోడ్డు పనులు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పన్నాల, అధికారులు

నాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో సోమవారం బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ రోడ్డు నాణ్యతా ప్రమాణాలను స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక ప్రజల కోరికమేరకు ఈ రోడ్డునే వేయిస్తున్నాని, కోట్లాది రూపాయల వ్యయంతో డివిజన్‌ను సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రూపా, ఏఈ స్రవంతి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ భిక్షపతితో పాటు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రతిభాపాటల పోటలు

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో 84వ వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 5వ తేదీ నుంచి డిసెంబరు 25వ తేదీ వరకు జంటనగరాల బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటల పోటలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వివరించింది. నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని అన్నారు.

## ఘనంగా డిఎస్‌పి స్టూడెంట్ వింగ్ ఆవిర్భావ వేడుక



ఓ.యూలో కన్షీరాం చిత్రపటటానికి నివాళులర్పిస్తున్న డా.విశారదన్ మహారాజ్

తార్నాక, అక్టోబర్ 9 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో డిఎస్‌పి స్టూడెంట్ వింగ్ ఆవిర్భావ కార్యక్రమాన్ని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ.యూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ హాల్లో డిఎస్‌పి స్టూడెంట్ వింగ్ ఆవిర్భావం సందర్భంగా కన్షీరాం చిత్రపటానికి విశారదన్ మహారాజ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకుల పార్టీలంత విధ్యార్థుల శక్తితో ఏలుతున్నాయని తమ డిఎస్‌పి పార్టీ విద్యార్థులతోనే పార్టీ నడిచే విదంగా పనిచేస్తుందన్నారు. స్టూడెంట్స్ చదువుతూ మానవ హక్కుల కోసం పోరాడుతూ రాజ్యాధికార యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నేడు విధ్యావ్యవస్థ భ్రష్టుపట్టిందని ఆరోపించారు. ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీ విద్యవరకు ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఔటా ఉపాధ్యక్షులు ప్రొ.జి.మల్లేశం, ప్రొ.భీనవేని రామ్ షెపర్డ్, ప్రొ.చంద్రు నాయక్, ఎన్జీవోస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ఉపాద్యక్షులు శంకరయ్య, డిఎస్‌పి స్టూడెంట్స్ వింగ్ స్టేట్ అడ్వయిజర్ కార్తిక్ మహారాజ్, హారప్ప, స్టేట్ కోఆర్డినేటర్ సైద బాబు, లింగయ్య, విష్ణు, దశరత, మొగిలిపాక శివ, సదానంద, శివ, షుబాష్, ప్రసాద్, కార్తిక్ పాల్గొన్నారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే వివేకానంద్



రిజర్వాయర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కొంపల్లి, అక్టోబర్ 9 ప్రభాత వార్త: కొంపల్లి మున్సిపాలిటి పరిధిలోని అపర్ణఫామ్‌గ్రూవ్ కాలనీలో 20లక్షలలీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్‌ను సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా జలమండలి అధికారులు అతిపెద్ద నీటి సామర్థ్యం కలిగిన ట్యాంక్‌ను నిర్మించడం సంతోషకరమన్నారు. పెరిగిన జనాభాకు అవరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని రూ,10కోట్లతో నిర్మించి 45కిలోమీటర్ల మేర గోదావరి పైపులైన్లు, నీటి సరఫరాకు అంతర్గత పైపులైన్లు ఏర్పాటు చేశారన్నారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, వైస్‌చైర్మన్ గంగయ్యానాయక్, జలమండలి అధికారులు అశోక్‌కుమార్, త్రినాథరావు, రవీందర్, మాజీ ఎంపిపి కవిత, కౌన్సిలర్లు రవియాదవ్, సువర్ణ, రాజీరెడ్డి, శకుంతల, కిరణ్, మంజుల, వసంత, నాయకులు, కాలనీవాసులు ఎపాల్గొన్నారు.

## నరేంద్రమోడీ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో యువత చేరిక



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వద్దేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 9, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందని పలువురు యువకులు బిజెపి ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై వద్దేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ యువ నాయకులు పి.దుర్గాప్రసాద్‌రావు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సమక్షంలో బిజెపిలో చేరారు. యువకుడు ప్రవీన్‌కు అతని అనుచరులకు బిజెపి కండువా కప్పి వద్దేపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 100మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వద్దేపల్లి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చడంవల్లే పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఎ.సాయి, సాయికిరణ్, ఆనంద్‌కుమార్, మధు, శ్రీశైలం, మల్లికార్జున్, శ్రీనివాస్, శివ, సాయికుమార్, నాగరాజు, సాయికిరణ్, సంతోష్, రాజేష్, ఆదర్శ్, రిషి, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఆశావర్కర్లతో ఆందోళనలు



ప్రసంగిస్తున్న బిఆర్‌టియురాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే కొన్ని కార్మిక సంఘాలు ఆశావర్కర్ల సమ్మెను రాజకీయ చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నాయని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ మండిపడ్డారు. ఆశావర్కర్లకు ఏరాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనాలు ఇస్తోందన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 28వేలపైచిలుకు ఆశావర్కర్లందరు కేంద్ర ప్రభుత్వ స్కీంలో భాగం అని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి రూ.1600 నుంచి రూ.3వేలు వరకు మాత్రమే వీరి వేతనాలు ఉండేవని, కానీ కెసిఆర్ సిఎం అయినతర్వాత రూ.9900 గౌరవ వేతనాన్ని పెంచారని, కెసిఆర్ ఆశా వర్కర్లకు 300 శాతం గౌరవ వేతనం పెంచారని అన్నారు. కేంద్రం వీరికి కేవలం రూ.1800 మాత్రమే వస్తోందని, మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా)సంఘం(బిఆర్‌టియు అనుబంధం)నాయకులు సంతోషా, ప్రధాన కార్యదర్శి కరుణ, అపర్ణ, విజయ, భవానీ, బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE; MEDCHAL MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI**
**O.S.No. 1113 of 2018**

**Between:**
Smt.Kakarlapudi Neelavathi ...... **Plaintiff**
**And**
Smt.Puppala Chandrakala & 5 others ...... **Defendants**

To,
Smt.Puppala Chandrakala w/o Ramesh Goud, Aged Sri.Anthlu Mahesh s/o A.Rangaiah, both R/o Flat No.F-1, Plot No.236, S.V.Risidins, Ushodaya Colony, Gajularamaram, Qutubullapur, R.R.District.
Sri.K.Anand s/o Chinna Ankaiah, R/o P.No.45, Old Safilguda, D.V.Township, Saradha Nagar Colony, Hyd.
...... **Defendants No.1,2 & 4**

Sir/Madam
Please take notice that the above Plaintiff Smt.Puppala Chandrakala has filed the above suit against you for Declaration and recovery of Possession of the suit Property and the same stands posted to 17.10.2023 at 10.30 AM for the your appearance.
You are hereby directed appear either in person or through pleader on the said date and time in the above court, failing which the matter will be decided basing on the material available on record.

**(BY THE ORDER OF COURT)**
**M/s M.Goverdhan Reddy**
**B.Gopal Reddy**
**R.Sai Raj Reddy**
Advocates
Plot No.6, Sri Malani colony, Tarbund, Secunderabad-9
**Ph.No.9866118803**

**COURT NOTICE**

**IN THE COURT OF THE HON'BLE XIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD**
**O.S. No. 785 OF 2023**

Between:
**1. S.K.Vijayalaxmi** & 2 Others ..Plaintiffs
**AND**
**1. All Concerned &**
**2. The Tahsildar (MRO),** Tirumalgiri, Secunderabad, Hyderabad District. ..Defendants
To,
**1. All Concerned**
**...Defendant No. 1**

Please take Notice that the Plaintiffs have filed above Suit to declare them as Legal Heirs of deceased Late: S.N.KRISHNA, S/o.S.Narayana Rao, and the Plaintiff No. 1 to 3 are the Wife (S.K. Vijayalaxmi), One Daughter (S.K. Archana and One Son( S.K.Vinay Kumar) of Late: S.N.KRISHNA, S/o. S.Narayana Rao, and to declare the plaintiffs as the Legal Heirs of deceased person. The said above O.S. No. 785 of 2023, is posted to **14-11-2023**, for your appearance. Therefore, all of you are here by directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on **14-11-2023**, at 10-30 a.m. without fail as otherwise the case will be heard and decided on merits.

**" BY ORDER OF THE COURT"**
Sd/- **T. VINOD KUMAR,** Advocate,
Chamber Office: H.No.43-173, Hanuman Nagar, Moula-Ali, Hyderabad-T.S.-500040.
Counsel for the Plaintiff No.1 to 3
Cell : 9347529078

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Mohammed Sammiuddin,** S/o Mohammed Yakub Late Aged about: 37 years, Occ: Pvt Employee, R/o H.No. 40-123, Kasturi Bai Nagar, Moulali, Hyderabad-40 have entered into an agreement of sale for purchase of H.No.40-129, admeasuring 67 square yards situated at Kasturi Bai Nagar, Moulali, Hyderabad and my client have paid substantial sale consideration **Mr. Sarwar Hussain, S/o. Muzammil Hussain, Mohammed Afsar Hussain, S/o. Muzammil Hussain, Md. Azar Hussain, S/o. Muzammil Hussain, All three are R/o. H.No.40-129, Kasturibai Nagar, Moulali, Hyderabad-40 and** said persons without consent and knowledge of my clients are trying to sell the said property illegally. therefore the General Public is hereby cautioned not to deal with the said **Mr. Sarwar Hussain, S/o. Muzammil Hussain, Mohammed Afsar Hussain, S/o. Muzammil Hussain, Md. Azar Hussain, S/o. Muzammil Hussain, All three are R/o. H.No.40-129, Kasturibai Nagar, Moulali, Hyderabad-40 and their family members** or with their agents in respect of the above said property. Inspite of this notice If any person(s) enter into any transactions, my clients will be constrained to take legal steps on them and my clients are not responsible for all costs and consequences arising thereon.

**Sd/- Smt. D. MANJU**
**Advocate**
O/o., LIG.154, Housing Board Colony, Above Ushodaya Super Market, Moulali, Hyderabad-40
**Cell No. 9989739155**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S.No.4093 of 2022**

Between :
**Jaleel Khan** S/o. Late Shafi Khan, Aged about 64 years, Occ: Plumber, Erragadda, Hyderabad. **...Plaintiff**
And
**1. M. Kamalamma,** W/o. Mr. Modem Vijaykumar, Aged about 52 years, Occ: Private Service, R/o. H.No.8-4-548/42, B. Shankar Lal Nagar, Erragadda, Hyderabad
**2. Mrs. Ahmedi Begum,** W/o. Mr. Mohammed Rafi Uddin, Aged about 34 years, Occ: Housewife, R/o. H.No.8-4-544/77, B. Shankar Lal Nagar, Erragadda, Hyderabad. **...Defendants**

Please take Notice to all concerned that the above Plaintiff have filed a O.S.NO. 4093/2022 To declare the plaintiff is absolute owner of the suit schedule property i.e. property bearing H.No.8-4-548/42, admeasuring 35 Sq.Yds., upon which a house constructed (old Construction) comprising of six rooms situated at B.Shankarlal Nagar, Erragadda, Hyderabad DistrictAgainst the Defendants pending on the File of HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD. Please take Notice further the above O.S.NO. 4093/2022 is posted on **13-11-2023** and Defendant No-1 is hereby directed to appear before the HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD, either in Person or through advocate failing which the matter will be determined as per Law.

( BY ORDER OF THE COURT)
**R. RAMA KRISHNA**
**ADVOCATE**
R/o.Hyderabad. **Mobile: 8341034820**

## నిధులు కేటాయించిన కెసిఆర్, కెటిఆర్‌లకు కృతజ్ఞతలు : విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి



శంకుస్థాపన చేస్తున్న మ ంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోనే దాదాపు రూ.40 కోట్లకు పైగా నిధులను చెరువుల సుందరీకరణకు సిఎం కెసిఆర్ కేటాయించారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ పెద్ద చెరువు నుండి డౌన్ ట్రీమ్ సైడ్ లేక్ వరకు హ్యూమ్ పైపులు అదే విధంగా పెద్ద చెరువు దిగువ భాగంలో విడిసిసి రోడ్డు హ్యూమ్ పైప్‌ల ఏర్పాటు కోసం రూ.9.90 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. ఆదివారం సాయంత్రం దాటిన తర్వాత ఆమె ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వరద ముంపు సమస్యల నివారణ కోసం ప్రభుత్వం ఎస్ఎన్‌డిపి నాలాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. వీటివల్ల చాలావరకు సమస్యలు తీరుతున్నాయన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఎన్‌డిపి నాలాల నిర్మాణాలకు అదే విధంగా చెరువుల సుందరీకరణకు నిధులు కేటాయించిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ప్రజల తరపున సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, ఎర్ర జైహిందకుమార్, వంగేటి లక్ష్మారెడ్డి, వంగేటి లక్ష్మి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మని గిరీష్, అరవింద్‌గౌడ్, తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే తమ ధ్యేయం: ఎమ్మెల్యే



ఫాగింగ్ మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ ధ్యేయంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. దోమలపై యుద్ధంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు అధ్యక్షులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో స్వంతనిధులతో డివిజన్లకు ఫాగింగ్ మిషిన్లు కొనుగోలు చేసి డివిజన్ల వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోమలపై దండయాత్ర చేపట్టామని, ప్రజలు చైతన్యవంతులై సహకరించాలని, ప్రతిఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం జ్వరం, దగ్గు, జలుబు ఇతర లక్షణాలతో బాధపడటం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బొగ్గరపు దయనంద్‌గుప్తా, నాయకులు గజ్జల మధుసూధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చెరుకు ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## రూ.3 కోట్ల 33లక్షలతో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో రూ.3 కోట్ల 33 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఒకే రోజు మూడు కోట్ల పనులను ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాఘవేంద్రనగర్, ఆనంద్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, నార్త్‌కల్యాణపురి, మల్లికార్జుననగర్, బీరప్పగడ్డ, బ్యాంక్‌కాలనీ, ప్రశాంతినగర్, శ్రీనగర్ కాలనీలో వివిధ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, వి.బి.నరసింహా, కె.జగన్, పండ్ల కిషన్, నారాయణరెడ్డి, బింగి శ్రీనివాస్, అశోక్‌చారి, రవీందర్‌గౌడ్, బాలు, పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

## వనస్థలిపురం సంక్షేమ సంఘం ఎన్నికల నిర్వహణకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

**వనస్థలిపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** వనస్థలిపురం సంక్షేమసంఘం ఎన్నికలు నిర్వహించడానికి స్టీరింగ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా తీర్మానించారు. సంక్షేమ సంఘకాలపరిమితి ముగియడంతో ఎన్నికలు నిర్వహించడానికి తీర్మానించామని సంఘం ఛైర్మన్ కె.లక్ష్మయ్య, కన్వీనర్ శాంతప్పలు తెలిపారు. స్టీరింగ్ సభ్యులుగా కొలిశెట్టి లక్ష్మయ్య, కన్వీనర్‌గా కరిణె శాంతప్ప, సభ్యులు బుద్ధోలు అశోక్‌కుమార్‌గౌడ్, రేణింగు జగదీష్‌కుమార్‌గుప్త, అంజన్‌కుమార్ గౌడ్, మహదేవ్, ప్రభాకర్, నందకుమార్ పురోహిత్, అనూప్‌కుమార్‌లను ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘం యొక్క బైలాస్ రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అంతవరకు కాలనీ సభ్యులు ఏవైనా సమస్యలు ఉంటే స్టీరింగ్ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు :కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్న డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని వడ్డెర బస్తీలో సోమవారం నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడు తూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలిని సంబంధిత అధి కారులకు సూచించారు. డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నిత్యం డివిజన్ లో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, సిబ్బంది రాములు, సత్యనా రాయణ, నాయకులు వైవికె రెడ్డి, యాదిరెడ్డి, నరిసింహగుప్త, శ్రీకాంత్, సంతోష్, దినేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే మైనంపల్లి



పరిచయ వేదిక కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మైనంపల్లి

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు పాటు పడాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. సోమవారం వినాయక్‌నగర్ డివిజన్ మూడుగుళ్ళ ప్రాంతంలో మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ కార్యదర్శి పంజా సంజు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజా శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టనున్న 6 పథకాల గురించి ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశ, రహీం, నవీన్ వర్మ, కీర్తి గణేష్, గిరి యాదవ్, అశోక్ యాదవ్, కావలి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం




ప్రసంగిస్తున్న మేయర్ దుర్గ: చిత్రంలో విక్రంరెడ్డి, కమీషనర్ వాణి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. కమీషనర్ వాణిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కౌన్సిల్ సమావేశంలో వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. అదేవిధంగా పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆంజనేయ ప్రసాద్, డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాసులు, మేనేజర్ నూకల వెంకట్‌రెడ్డి, ఆర్ఓ అంజన్‌రెడ్డి, టిపిఓ దేవానంద్, అక్కౌంట్స్ ఆఫీసర్ సుభాషిణి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందిస్తా : చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయంజాల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కమ్మగూడ 22వ వార్డు పరిధిలో రూ. కోటి 12 లక్షల అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్‌లతో కలిసి ఆమె శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతికాలనీ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా నిధులను అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని నిధులతో మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సభావాట్ దేశనాయక్, మోహన్‌నాయక్, రాజునాయక్, మంగ్యానాయక్, బాయ్ ముత్క శ్రీనివాస్, శంకర్‌నాయక్, వెంకట్‌రామ్‌నాయక్, శ్రీశైలం, హనుమంత్‌గౌడ్, రాజునాయక్, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన దేవాలయాలకు మహర్దశ: మంత్రి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో ప్రాచీన దేవాలయాలకు మహర్దశ సంతరించుకుంటుందని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కెపురండివిజన్‌లోని ఖిల్లామైసమ్మ దేవాలయం కోటి రూపాయల నిధులతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డితో కలిసి సోమవారం మంత్రి సబితా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు సమర్పించే విధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, నియోజకవర్గ మహిళా విభాగం వర్కింగ్‌ప్రెసిడెంట్ పటేల్ సునీతరెడ్డి, పెండ్యాల నగేష్, ఎస్కే మహమ్మద్, యాదవరెడ్డి, రిషి, ఊర్మిళరెడ్డి, సుజాతరెడ్డి,మాధవి, అనురాధ, స్వప్న, పుష్పలత పాల్గొన్నారు.

## కస్తూరిబా మహిళా సంఘం సభ్యులకు సత్కారం

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** శ్రీ సాయినగర్ కస్తూరిబా మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నామని అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల వెంకన్నగౌడ్, బుగ్గ ఉపేందర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు కాలనీ సలహాదారుడు రంపె చంద్రమౌళి ఏక గ్రీవంగా ఎన్నుకోబడిన సింగం కళమ్మను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ పరిధిలో ఏర్పాటు చేసిన మహిళా సంఘం భవనంలో ప్రభుత్వం నుండి మహిళలకు ప్రత్యేకంగా వచ్చే పలు పథకాలను కాలనీలోని మహిళలకు తెలియపరిచి చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హేమలత, పద్మ, విజయశ్రీ, వరమ్మ, సత్తమ్మ, మంజుల, జ్యోతి, రాపోలు కవిత, గ్యారల రమేష్, రొయ్యల క్రిష్ణ, ఆకుల ప్రభాకర్, కోశాధికారి సుభాష్ గుప్తా, సహాయ కార్యదర్శి వెంకటేష్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి చేయూత

**ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ ఒయు క్యాంప్‌లో అనారోగ్యంతో మృతి చెందిన పారిశుధ్య కార్మికురాలు డి.నిర్మల కుటుంబానికి బిఎల్ఆర్ ట్రస్ట్ చేయూత అందించింది. ఈ మేరకు హబ్సిగూడ డివిన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కార్యదర్శి కె.సోమిరెడ్డి సోమవారం మృతురాలి కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చేయూత అందిస్తున్నామన్నారు. పేదలకోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు.

## మీర్‌పేట్ త్రివేణి కాలనీ అధ్యక్షునిగా రమేష్

**సరూర్‌నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌కార్పొరేషన్ త్రివేణినగర్ కాలనీ ఫేజ్-1 సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గాథం రమేష్ ఎన్నికయ్యారు. 6 సంవత్సరాలుగా కాలనీ అధ్యక్షునిగా ఉన్న ఆయనను తాజాగా జరిగిన ఎన్నికల్లో మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా మల్లేష్, ఓం ప్రకాశ్, రవి, మోహన్, రాంచందర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీరాములు, బోసు బాబు, వెంకటేశ్‌గుప్త, సలహాదారులుగా రాజేందర్, నగేశ్, దత్తు, నగేష్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు.

## ఆనంద్‌బాగ్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనం మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

**మల్కాజిగిరి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గం ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం లో ఉప్పల్ అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సిఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిపే ఎన్నో రకాల అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. తాను ప్రజాసంక్షేమంకోసం మడమ తిప్పని ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌ను గెలిపించాలని గతంలో గెలిచిన నాయకుడు అభివృద్ధి ఏమీ చేయలేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## కురుమ సంఘానికి కేటాయించిన భూమికి ఎమ్మెల్యే మంచిరెడ్డి పూజలు



భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 637 సర్వే నెంబర్లలో కురుమ సంఘానికి 30 గుంటల భూమి కేటాయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కరుమ సంఘం భూమి పూజకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కురుమ, గౌడ సంఘం నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య, గౌడ సంఘం అధ్యక్షులు మారగొని వెంకటేష్ గౌడ్, గౌని రాజుగౌడ్, నారని శేఖర్ గౌడ్, కొంతం యాదిరెడ్డి, వినోద్ గౌడ్, సామ సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, తుమ్మలపల్లి వెంకటరెడ్డి, సంపతీశ్వర్‌రెడ్డి, జొన్నాడ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే వరద ముంపునుంచి శాశ్వత పరిష్కారం : శ్వేత

**సైదాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీ పార్కు నుంచి జిఎస్‌రెడ్డి స్విమ్మింగ్ పూల్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాక్స్ డ్రెయిన్ నిర్మాణ ం పూర్తయి తే వరదముంపునుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో డిఇ కార్తీక్, బిజెపి నాయకులు రమాదేవి, అమర్నాథ్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, కాలనీవాసులు రాజశేఖర్‌రెడ్డి, రమణ, ఎస్ఎన్‌రెడ్డి తదితరులు

## పేదలకు బతుకమ్మ చీరల పంపిణీ : లచ్చిరెడ్డి



బతుకమ్మ చీరల పంపిణీ చేస్తున్ ్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బిఎన్‌రెడ్డి ఆడిటోరియం, వైదేహినగర్, విజయపురి కాలనీ ఫేజ్-1 సంక్షేమ సంఘం భవనాల్లో, సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధికారి శ్రీనివాస్‌గౌడ్, బలరాం, ఎఈ రాకేష్, కాలనీల అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పవన్‌రెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి వార్డు కార్యాలయం



వార్డు కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** నాచారంలో నూతన వార్డు కార్యాలయం ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఓల్డ్ నాచారంలో ఇటీవల రూ. 78లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వార్డు కార్యాలయం నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూపా, ఏఈ లింగారావు, నాయకులు ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డి, కురపాక అంజి, రామ కృష్ణ, కట్టబుచ్చన్నగౌడ్, విఠల్‌యాదవ్, రాజేష్‌గౌడ్, హరిప్రసాద్, అశోక్, దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, సుధాకర్, మురళి, గణేష్, నరసింహ, శ్రీనివాస్ తధితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా లేనివారికి సిఎం సహాయనిధి

**వనస్థలిపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్నవారికి సిఎం సహాయనిధి పథకంద్వారా ఆర్థికంగా సహాయం అందజేస్తుందని మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మామాకు సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారని బిజెపి కార్పొరేటర్లు తప్పుపట్టడాన్ని ఖండించారు. వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్థికంగా లేని బంధువుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడం తప్పు కాదన్నారు. ఎమ్మెల్యే బంధువైతే సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించకూడదా అని బిజెపి నాయకులపై మండిపడ్డారు. కరోనా తో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందాడని, ఇందులో భాగంగానే ఆయన భార్యకు సిఎం సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేపై బురద జల్లడానికే నాయకు లు పని చేస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## ఒక్కో సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సిసి కెమరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాచకొండ సిపి చౌహాన్

**సైదాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో రూ.7కోట్ల వ్యయంతో 104 కాలనీలలో దాదాపు 1080 సిసి కెమరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ క్రాంతిక్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసి సిసి కెమరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్.చౌహాన్, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేషం, దయానంద్‌గుప్తాలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. రాష్ట్రంలోని కమాండ్ కంట్రోల్ భవనం దేశానికే తలమానికమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బినగర్ జోన్ డిసిపి సాయిశ్రీ, ఎసిపి జానకిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు గజ్జల మధుసూధన్‌రెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, ఒరగంటి వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూంల కేటాయింపులో అక్రమాలు



ఆందోళన చేస్తున్న ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్లు శ్రీవాణి, చేతన తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :** డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రామంతాపూర్ ప్రధానరహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించకుండా అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపుపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆందోళన చేస్తున్న బిజెపి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ అధ్యక్షుడు దేవసాని బాలచందర్, నాయకులు బండారు వెంకట్రావ్,నారాయణదాసు, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ నర్సింహగుప్త దీక్ష



రంగ నరసింహగుప్తాతో దీక్ష విరమింప చేస్తున్న సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్త ఆగ్రహం వ్యక్తం చేశారు. చైతన్యపురి ఫుడ్ మార్కెట్ సర్వీసురోడ్డు పూర్తిగా కబ్జాచేసి చిరు వ్యాపారాలు చేయడంవల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం కార్పొరేటర్ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి సాయంత్రం దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పవన్‌కుమార్, ప్రేమమహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్, రుద్రాల శంకర్, వినోద్‌యాదవ్, దాసరి జయప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సిల్వర్ డ్రాప్స్ విద్యార్థి సహస్రకు బంగారు పతకాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ మార్షల్‌ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌పోటీల్లో జిల్లెలగూడ సిల్వర్ డ్రాప్స్ హైస్కూల్‌కు చెందిన చిన్నారి 2 బంగారు పథకాలను సాధించింది. కటాస్, కుమిటీ విభాగంలో జరిగిన పోటీల్లో చిన్నారి డికె సహస్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్స్ కైవసం చేసుకుంది. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాస్టర్ కె.సత్య శంకర్, మీర్‌పేట్ సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ వ్యవస్థాపకుడు మాస్టర్ బి.చందర్‌రావు చేతుల మీదుగా పతకాలు అందుకుంది.



బంగారు పతకాలు అందుకున్న చిన్నారి సహస్ర

## ఎంబిటి ఆధ్వర్యంలో ఘనంగా బహిరంగ సభ



సమావేశంలో ప్రసంగిస్తున్న ఫరత్‌ఖాన్ తదితరులు

**మలక్‌పేట అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఎంబిటి ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబిని పురస్కరించుకుని చంచల్‌గూడ జూనియర్ కళాశాలలో గ్రౌండ్‌లో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు పలువురు ఇస్లామిక్ ప్రముఖులు, మత పెద్దలు హజరత్ మౌలానా సయ్యద్ సర్వర్ చిస్తి, నఫీన్, మౌలానా గులాం దస్తాగిర్ ఖురేషి, షౌకత్ అలీ మీర్జా, మౌలానా అబ్దుల్ జబ్బార్ రషీది తదితరులు విచ్చేసి ప్రసంగించారు. ఎంబిటిఅధ్యక్షుడు ఫర్హత్‌ఖాన్, అధికార ప్రతినిధి అమ్జదుల్లాఖాన్ తదితరులు మాట్లాడుతూ సమావేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎంబిటి ఫౌండర్ అధ్యక్షుడు దివంగత మాజీ ఎమ్మెల్యే అమానుల్లాఖాన్ ఆధ్వర్యంలో 1993నుండి సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.